# పవర్ కట్ కార్టూన్లు

భగవాన్..



# "శర్వాణి" అనువాద కథల పోటీ

## సూచనలు, నిబంధనలు :

- పోటీకి అందిన కథలు అన్నింటినీ న్యాయనిర్ణేతలందరూ, స్వయంగా, విధిగా చదువుతారు. వివిధ స్థాయిల్లో వడపోతలు ఉండవు.
- అనువాదాలు భారతీయ భాషలకు మాత్రమే పరిమితం.
- అనువాదాలు మూలరచన జరిగిన భాషలోంచి మాత్రమే అయి ఉండాలి.
- కథలు వీలయినంతవరకూ సమకాలీన సమాజ పరిస్థితులకు అద్దం పట్టేవిగా ఉండాలి.
- అనువాదానికి మూల రచయితల అనుమతి పత్రం తప్పనిసరి.
- ఇంతకు పూర్వం తెలుగులోకి అనువదింపబడని కథల అనువాదాలు మాత్రమే పంపాలి. మరే పత్రిక పరిశీలనలో లేదన్న హామీపత్రం జతచేయాలి.
- పేజికి ఒకవైపునే స్పష్టమైన చేతి వ్రాతతో కానీ టైపు చేసి కానీ పంపించాలి. నిడివిపై ఎలాంటి పరిమితులూ లేవు.
- పోటీలో నెగ్గని, సాధారణ ప్రచురణకు స్వీకరింపబడని, కథలను త్రిప్పి పంపడానికి తగినంత పోస్టేజి అంటించిన స్వంత చిరునామాగల కవరును జతచేయాలి.
- బహుమతుల నిర్ణయంపై ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.
- పోటీ ఫలితాలు దీపావళి 'రచన'లో ప్రచురింపడతాయి.

### బహుమతుల వివరాలు

| | |
|---|---|
| మూలకథా రచయితలకు | : రు. 500/- చొప్పున |
| ప్రథమ బహుమతి | : రు. 3,000/- |
| ద్వితీయ బహుమతి | : రు. 2,000/- |
| రెండు ప్రోత్సాహక బహుమతులు | : రు. 1,000/- చొప్పున |

కథలు పంపాల్సిన చిరునామా:

**'శర్వాణి' అనువాద కథల పోటీ**

రచన ఇంటింటి పత్రిక

1-9-280/3, విద్యానగర్, హైదరాబాద్ - 500 044.

**కథలు అందాల్సిన చివరి తేదీ : 31 జూలై 2007**

సంపుటి : 7
సంచిక : 2
మే : 2007

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **శ్రీమద్వీరాంజనేయస్వామి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం :: రేపటి కోడలు - ఎ. అన్నపూర్ణ 32
జగన్నాటకం - వివినమూర్తి 60
కథాప్రహేళిక :: ఇంగువ కట్టిన గుడ్డ 89
- జొన్నలగడ్డ మార్కండేయులు

## సీరియల్ రచనలు

కలలు కాజేయకు... - శ్రీఉదయిని 40
గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి 84
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర 94

## ప్రత్యేక రచన

శ్రీమదాంజనేయ శతకము
- యడ్లపాటి వేంకట సుబ్బారావు 9

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ 6
నిర్వహణ : సత్యం మందపాటి
సాహితీ వైద్యం - వసుంధర 75

## అక్కడక్కడక్కడా

'భగవాన్' పేజీ కార్టూన్లు - మూడు కార్టూన్లు

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్య వసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళి కను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురిం చడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**నా** తండ్రి యడ్లపాటి వేంకట సుబ్బారావుగారిది గుంటూరు జిల్లాలోని యడ్లపాడు. అక్కడ మాకు స్వంత పెంకుటిల్లు ఉండేది. ఆ యింటి కెదురుగా, గుడి కట్టవద్దన్న, ఆంజనేయస్వామి వారి ఆలయం ఉంది. ఆ ఆలయంలో శిలాఫలకంలో ఆలయ ధర్మకర్తగా నా తండ్రిగారి పేరు చెక్కబడి ఉంది. దాన్ని బట్టి ఆయనకి దైవచింతన ఉండేదని తెలిసింది.

శ్రీమద్వీరాంజనేయస్వామి ద్వివిధ రూపములతో – భీకరము, సౌమ్యము – ప్రతిష్ఠింపబడెనని ప్రసిద్ధి. ఈ విగ్రహ రూపకల్పన గురించి ఒక చాటువు ప్రచారంలో యున్నదని వినికిడి. అదియేమనగా –

యడ్లపాడు నివాసి అయిన ఒక యువశిల్పికి స్వామివారు కలలో ప్రత్యక్షమై తన శిల్పాన్ని ఆ విధంగా చెక్కి ప్రతిష్ఠింపజేయమని ఆదేశించారట. శిల్పానికనువైన శిల ఆ వూరిలోని కొండపై ఉన్న విధం తెలుసుకొని శిల్పం చెక్కడానికి ఉద్యుక్తుడయినాడట అతను. తన చుట్టూ పరదా కట్టుకుని శిల్పం పూర్తయిందాకా ఎవరూ లోనికి రాకూడదని గ్రామస్తులను కోరాడట. ఆఖరికి తన తల్లికి కూడా ప్రవేశం నిషిద్ధం అన్నాడట. ఆవిడ రోజూ భోజనం తీసుకువెళ్ళి గుడారం క్రింద నుండి అందించేదట.

ఆ విధంగా సంవత్సర కాలం గడిచిపోయినా శిల్పం చెక్కడం పూర్తి కాలేదుట. అంతకాలం కొడుకును చూడకుండా ఉండడం భరించలేని తల్లి ఓ రోజున గుడారం క్రింది నుంచి లోపల ప్రవేశించి స్వామివారి విశ్వరూపం గాంచి భీతిల్లి కెవ్వున అరిచిందట. తల వైపు ఉలితో చెక్కుతున్న యువశిల్పి వెనుతిరిగి తల్లిని చూడడమూ, ఆ భాగంలోని ఓ ముక్క శిల్పం నుండి విరిగి పడడమూ ఒకేసారి సంభవించాయట. (ఆ విరిగిన భాగం ఈ నాటికీ స్వామివారి విగ్రహంలో స్పష్టంగా కనబడుతుంది). ఆ తర్వాత ఆ యువశిల్పి జాడలు ఎవరికీ తెలియరాలేదట.

రెండు నిలువుల ఎత్తున్న ఆ విగ్రహం పూర్తిగా కొండరాయి నుండి విడివడలేదట. దాన్ని గ్రామంలోకి ఎలా తరలించాలో గ్రామస్తులకు అవగతం కాక మిన్నకుండి పోయారట. అయితే ఓ రోజు అర్ధరాత్రి ఆ విగ్రహం తనకు తానుగా కొండమీది నుంచి జారి గ్రామంలో పడ్డదట. ఆ మీదట విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిందట. గ్రామస్తులు ఎన్ని పర్యాయాలు స్వామివారికి గుడి కడదామని ప్రయత్నించినా సఫలీకృతులు కాలేకపోయేరట. స్వామివారు ఆ గ్రామపెద్ద కలలో కన్పించి తనకు గుడి కట్టవద్దని ఆదేశించారట.

నా తండ్రిగారు ఆ స్వామివారి మీద 'శ్రీమదాంజనేయ శతకము' రచించి 1935లో ప్రచురించారు. దాని ప్రతి ఒకటి మా యింట్లో ఉంది. అందులో 64వ; 98వ పద్యాలలో ఆయన స్వదస్తూరీతో సవరణలు చేశారు. హనుమజ్జయంతి (మే 12) సందర్భంగా ఆ శతకాన్ని యధాతథంగా మరలా ప్రచురించడం నా భాగ్యంగా తలపోస్తున్నాను.

శ్రీమద్వీరాంజనేయస్వామి వారి భక్తులు ఈ శతకాన్ని స్వీకరించి తరించగలరన్న విశ్వాసంతో....

శాయి

**174**






శ్రీరస్తు

# శ్రీమదాంజనేయశతకము



గ్రంథకర్త

యడ్లపాటి వెంకట సుబ్బారావు

బి. యె., బి. యల్.,

బాపట్ల.

విజయ ముద్రాక్షరశాల, బాపట్ల.

1935.

# అంకితము

అతిభక్తిన్ భవదీయవర్ణనము పద్యావ్రాత
మున్ జేర్చి యీ
శతకంబున్ రచియించినాడ మదినెంచన్ లేదు
సామర్థ్య మం
కితమిత్తున్ గయికొమ్ము దేవ! వినుతిన్ గేల్మో!
డ్చి ప్రార్థించెదన్
పతితోద్ధారక! యడ్లపాటిపుర
సద్భక్తాంజనేయ ప్రభూ !





# మనవి

నా స్వగ్రామమగు యడ్లపాటి పురమున శ్రీమద్వీరాంజనేయస్వామి సుప్రసిద్ధము. ద్వివిధరూపములతో నున్నవాఁడు. భీకరాకారముతో రణవీరాంజనేయులుగాను, సౌమ్యాకారముతో భక్తాంజనేయులుగాను ప్రతిష్ఠితుఁడయ్యెరు. నిత్యనైవేద్య దీపారాధనలు సక్రమముగా జరుగుచుండ మహామహిమాన్వితుఁడై దూరదేశస్థులకుగూడ పూజనీయుఁడై భక్తులపాలిటి కల్పతరువై వారి కోర్కెలను దీర్చుచు బాధలను నివారించుచు సుప్రసిద్ధుఁడై యున్నవాఁడు. అట్టివానిని సంకీర్తించుటయే ప్రధానోద్దేశముగ నీశతకమును రచించితిని. తప్పులున్న క్షమించి మన్నింపఁ బ్రార్థితులు.

ఇట్లు
విన్నవించు
బుధజన విధేయుడు
యడ్లపాటి వెంకటసుబ్బారావు.

# శ్రీ రామజనన పంచకము

సీ॥ ఘోరరక్తంచర ఘోరతర ధ్వాంత
విధ్వంస మార్తాండ బింబమనగ
అజ్ఞానతిమిర సంవ్యామోహ విభ్రాంతి
రోగవిచ్ఛేదన జ్యోతియనగ
దైతేయ బాధిత తాపసవ్రాత తాప
శమన భీమగ్రీష్మకాలమనగ
సర్వజనామోద శాంతిసంస్థాపన
భుజశౌర్య సందీప్తి పుంజమనగ
తే॥గీ॥ తరళసౌశీల్య కౌసల్య దశరథుండు
రాగహృదయ ప్రవిష్టులై రహినిమించ
శుభకరగ్రహయుత చైత్రి శుద్ధ నవమి
జననమొందెను శ్రీరామచంద్రుడిలను

మ॥ దిశలెల్లన్ వెలిగొందె దేవగణ
నిర్దైశిక దీప్తారతిన్
దశరథ భాగ్యగమనాఢ్య భావరుచ
తన్ వైకుంఠధామంబు తో
స్వశరశ్రుత్రింపయి కన్నువిప్పి ఇల
కింపన్ నాల్గుదిక్కుల్ జనుల్
శిశువిభ్రాంతి సుమంగళీయముల
నాశీర్వాదముల్ సేయగన్ ।





సీ॥ నవనవోన్మీలిత నవ్యరాగ వినూత్న
పృథులహారావళుల్ పృథివిదాల్చ
సప్తపాథోరాశిచలిత తరంగముల్
ఉప్పొంగ ఘనఘోషలుద్భవిల్లె
బ్రధ్నాంశు సురుచిర ప్రాభవజ్యోతితో
విబుధవిజ్ఞానంబు వియ్యమందె
శాంతిసంస్థాపనాచార్యుండు పుట్టెనన్
వార్తావహుండయ్యె వాయువిలను
తే॥ గీ॥ స్వచ్ఛనీలాభ్రసంచార వరవిమాన
చరదమరసువిలాసినీకర విముక్త
కుసుమ ఘుమఘుమల్ పర్వెను వసుధమీద
చక్రధరమూర్తి శ్రీరామజననవేళ ॥

శా॥ జోజోలాలనత్వన్ముఖాంబుజ రస
స్రోతస్వినీ క్రీడితా
వ్యాజాహ్లాద వికాసమానులగుచున్
వ్యామోహమున్ జెంద నా
రాజేంద్రుండును కోసలేశసుతయున్
సత్కందనోపాధులన్
పూజల్ నీకిలఁజేసియుందురుగదా
పుత్రార్థసంవేద్యులై

కం॥ యుగయుగముల ధర్మము నిలు
పగ జననముగాంచుదువట పలుసారులు నీ
యుగమునసే రూపేపా
రగ ధరియించితో! మహాత్మరవనిజమానో॥

# శ్రీ మదాంజనేయ శతకము



శ్రీ రామాంఘ్రి సరోరుహంబుల సదా
చింతించి దీర్ఘాయువున్
మేరన్ మీరఁగఁగాంచి భూమిపయి సం
దీప్తప్రభావంబుతో
బారన్ దోలుచు భూతసంఘముల స
ద్భక్తాళి రక్షించుచున్
వీరత్వస్థితినున్న వాడవిట స
ద్వీరాంజనేయప్రభూ ॥ 1

శా॥ బాలప్రాయమునాడు నీవు కడుక్షు
ద్బాధన్ విలోలుండవై
యేలీలన్ సమయింపఁజేయుదని సం
వీక్షించి యాహారమున్
లోలత్వంబున మ్రింగఁబోయితట ము
ల్లోకంబులున్ మెచ్చ నా
బాలార్కున్ దగు నీదుసాహసము స
ద్భక్తాంజనేయప్రభూ ॥ 2



(మిగతా భాగం పత్రికలో చదవండి)






# రేపటి కోడలు

*అత్తకి కోడలూ, కోడలికి అత్తా ప్రతిపక్షమన్న భావన వీడి ఇద్దరూ ఏకపక్షమై పురుషాహంకారాన్ని ఎదిరించడమే రేపటి కోడళ్ళ ఆశయమైతే మన వివాహవ్యవస్థ ఎన్ని రేపులైనా తట్టుకుని వర్ధిల్లగలదు. - వసుంధర*

"ప్రియాతిప్రియమైన కార్తీక్,

నువ్వు రాసిన ఉత్తరం అందింది. కవరొక పార్సెలనీ అందులోని ఉత్తరం నువ్వేననీ అనిపించి సున్నితంగా చించి నిన్ను బైటకు తీసాను. కాగితంమీద అక్షరాల్లో నీ గొంతు వినిపించింది. చదువుతూంటే గతం కళ్లక్కట్టింది.

మీ కుటుంబం ఎదురింట్లోకొచ్చాక అరమరికలు లేని బాల్యంనుంచి మొదలైన మన స్నేహం మనకు తెలియకుండానే యౌవన మధువనిలో ప్రేమగా రూపాంతరం చెందింది. తొలిసారిగా నీనోట ప్రేమభావాలు పలికినప్పుడు నా కన్నెమనసు పులకించిపోయినా - పెరుగుతున్న మన సాన్నిహిత్యాన్ని మన పెద్దలు ఆమోదిస్తారా అన్న సంకోచం- మనని ఆకర్షణకు వివశులం కాకుండా ఆపి హద్దుల్లో ఉంచింది.

కార్తీక్! మా నాన్నగారికి నేనంటే ప్రాణం. అందుకే చెప్పకుండానే నా అభీష్టాన్ని తెలుసుకుని నీమీదో కన్నేసి ఉంచారు. ఇక మా అమ్మ కైతే మీ అమ్మ గాయత్రి అంటే ఆత్మీయభావం. అందుకే స్నేహితులకు వరుస కట్టని నేను కూడా మీ అమ్మను, అత్తా అని పిలిచేదాన్ని. కానీ మీ నాన్నగారి తీరు వేరేగా ఉండడంవల్ల ఆయనతో కలివిడిగా ఉండలేకపోయేదాన్ని. మా నాన్న మాత్రం ఆయన అడిగినప్పుడల్లా తనకు వీలైనంతలో మాట సాయం, డబ్బు సాయం కూడా చేస్తూండేవారు. అలాగే నీ

**ఎ. అన్నపూర్ణ**

ఇంజనీరింగూ, నా డిగ్రీ పూర్తయ్యాయ్. నువ్వు అమెరికా వెళ్ళి ఎమ్మెస్ చేద్దామనుకుంటే- మీ నాన్న మా నాన్నని సాయమడిగారు. మా నాన్నేం కుబేరుడు కాదుగా- అందుకే అప్పుడాయన మన పెళ్ళి ప్రస్తావన తెచ్చారు.

విశేషమేమంటే మీ నాన్న- నీతో ఒక్క మాట చెప్పాలని కూడా అనకుండా- వెంటనే సంబంధం కలుపుకుందుకు సంతోషంగా ఒప్పేసుకున్నారు. నాన్నకు తృప్తిగా అనిపించక స్వయంగా నిన్ను కలిసి విషయం చెప్పి, 'షరతులతో అమ్మాయి పెళ్ళి చెయ్యడం నాకు నచ్చదు. అమ్మాయి పెళ్ళికని దాచిన డబ్బు నీకిస్తున్నాను. మీ ఇద్దరికీ ఈ పెళ్ళి ఇష్టమైతే నీ అమెరికా ప్రయాణం నా బాధ్యత. లేదూ మా శ్రావణి పెళ్ళి ఖర్చు నీ బాధ్యత' అన్నారు.

నీ సంస్కారం గొప్పది కార్తీక్! ఔననడానికి ముందు నువ్వు నన్ను సంప్రదించావ్. నేనంగీకరిస్తే మొదటిసారిగా చొరవచేసి నన్ను దగ్గరగా తీసుకున్నావ్. ఆ అనుభూతి నేనిప్పటికీ మర్చిపోలేను.

మన ఎంగేజ్‌మెంట్ సింపుల్‌గా జరిగింది. అమెరికా వెళ్ళేముందు నువ్వు మరపురాని కానుక కావాలన్నప్పుడు నీ చేతిని మృదువుగా చుంబిస్తే- అదోలా చూసావ్. నేను నిన్ను కానుకడిగితే నువ్వూ నా చేతిని మృదువుగా చుంబించావ్. మనసుకి అంతేనా అనిపించి నిరుత్సాహం కలిగితే- అప్పుడర్థమైంది- ఇందాకటి నీ చూపులకి అర్థం. మనది ఒకే వయసు. ఒకే కోరిక. ఒకే సంస్కారం. మరి మనమిద్దరం ఒకటయేదెప్పుడని వయసో, మనసో తెగ పోరుతోంది. చదువంటే ఆసక్తి అని నాన్న అనుకుంటున్నారు కానీ- నేను ఎమ్మెస్సీలో చేరింది డైవర్షన్ కోసం. అక్కడ

నీ డైవర్షన్ ఎలా ఉంది?

నీ ఉత్తరంకోసం ఎదురు చూస్తూ-

నీ

శ్రావణి"

✲ ✲ ✲

"ప్రియమైన కార్తీక్!

అమెరికాలో నీ లైఫ్ గురించి వివరిస్తూ నువ్వు రాసిన ఉత్తరం అందింది. చూసిన ప్రతీ ప్రదేశంలోనూ నేను పక్కనున్న అనుభూతి కలిగిందని రాసావ్. అమ్మ దొంగా!



# స్మృతి



శ్రీ జొన్నలగడ్డ సోమేశ్వర అచ్యుతరామచంద్రరావు
శ్రీమతి జొన్నలగడ్డ మహాలక్ష్మి

## శ్రీ జొన్నలగడ్డ సోమేశ్వర అచ్యుతరామచంద్రరావు (1922-96)

*"ఓ త్రయ్యంబక నాశికా భువన మధ్వోర్వీధ్ర సమ్రాట్టు స*
*త్పుత్రీ రత్నమ! పూర్వదిక్పతి కళాపూర్ణేందు రత్నాకర*
*క్షాత్ర ప్రౌఢ కరావలంబిని! త్రిరాష్ట్రానందన సంధాయినీ*
*నేత్రానంద సదంగ భంగ కలనా నిర్ణిద్ర గోదావరీ!"*

గోదావరీ నదీ ప్రవాహ సౌందర్యాన్ని ప్రత్యక్షరంలోనూ నిక్షిప్తం చేసుకున్న ఈ మనోహర పద్యానికి రచయిత శ్రీసోమేశ్వర అచ్యుత రామచంద్రరావు 1922లో జన్మించారు. మహాకవి, గుప్తదాత, కీర్తిశేషులు శ్రీ పులుగుర్త వేంకట రామారావుకు వీరు ప్రథమ సంతానమే అయినప్పటికీ సుహృద్భావమే ప్రధానం కాగా కీర్తిశేషులు శ్రీ జొన్నలగడ్డ నారాయణమూర్తి, రాజ్యలక్ష్మి దంపతులకు దత్తపుత్రుడయ్యారు. ఇరుపక్షాల నుండీ భోగభాగ్యాలనూ, పరోపకార గుణాన్ని వారసత్వంగా పొందిన వీరు బంధు వర్గంలోనూ, పేరవరం గ్రామంలోనూ సోమరాజు పేరుతో ప్రసిద్ధులు. దత్తత తండ్రి నుంచి వంశానుగుణంగా వచ్చిన కరిణీకం వీరినంతగా ఆకర్షించక 1951-53లలో కోలంకలోని పి. ఆర్. ఆర్.హైస్కూల్లోనూ, 1955-56లో రాజమండ్రిలోని నవభారత గురుకులం హైస్కూల్లోనూ తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేశారు. పేరవరం గ్రామస్థులు పట్టుబట్టడంవల్ల చివరకు శ్రీ సోమరాజుకు కరిణీకం పదవిని అంటిపెట్టుకుని ఉండక తప్పలేదు. ఆ అనుబంధం ఏ స్థాయికి చేరుకున్నదంటే కరిణీకం వ్యవస్థ రద్దయినా అయన పేరవరం విడిచిపెట్టలేదు.

శ్రీ సోమరాజు నిస్వార్థంగా తనకున్నదంతా తండ్రికి ధారపోసిన ఆదర్శపుత్రుడు. ఆత్రేయపురం మండలానికే ఏకైక కవి, శ్రీ రామారావుతో

అమెరికా చూపించమని నేనడక్కుండా ప్లానేసావ్ కదూ! అదేం కుదరదు. ఇకమీదట నేను పక్కన లేకుండా సైట్‌సీయింగ్‌కి వెళ్ళకు. నువ్వు చూసింది నాకు చెబితే కాదు- అన్నీ మొదటిసారి మనం కలిసి చూస్తే ఆ అనుభూతే వేరు.

తన కోసం నువ్వు పెట్టిన ఉత్తరమిస్తే- గాయత్రి అత్త నాచేతే చదివించుకుని భద్రంగా దాచుకుంది. అత్త చాలా మంచిది కార్తీక్! నువ్వేమీ అనుకోనంటే- మీ నాన్నగారు ఆమెకి తగిన భర్త కాదనిపిస్తుంది. మా అమ్మా, నాన్నా ఎంతో అన్యోన్యంగా ఉంటారా- మీ నాన్నగారు అత్తని ఎప్పుడూ దేనికో సాధిస్తూనే ఉంటారు. కారణమడిగితే- అత్త అంతా తన దురదృష్టమంటుంది. ఆమె ఆశలన్నీ నీమీదే! నువ్వు జీవితంలో స్థిరపడి నాలాంటి గొప్ప అమ్మాయిని పెళ్ళి చేసుకుని హాయిగాఉంటే అదే తన సంతోషమంటుంది. నా గురించి ఉన్నమాటే అన్నా- పొగిడిందికదా అని ఉబ్బిపోయి కాస్త చనువు తీసుకుని- 'ఇంత మంచిదానివి. అనవసరంగా మాటలెందుకు పడతావ్? మామయ్యనెదిరించు అత్తా!' అని ఎక్కించాను కానీ- అత్త చలించలేదు. మాటమార్చుతూ, 'వాడికి తండ్రి పోలికని భయపడుతున్నావా?' అంది.

రొమాంటిక్‌గా ఉండాల్సిన ఉత్తరంలో ఈ సొదంతా ఏంటనుకుంటున్నావా? తప్పదు కార్తీక్! అమెరికాలోలా మన పెళ్ళిళ్ళు కేవలం ఇద్దరు వ్యక్తులకి కాదు. నాకు నువ్వెంత ముఖ్యమో- నీవాళ్ళూ అంతే ముఖ్యం. ఇప్పుడో

వేదికపై జంట కవుల తరహాలో ఆయన చదివిన పద్యాలు సభాసదులను మంత్రముగ్ధుల్ని చేసేవి. గౌరవనీయులు, కీర్తిశేషులు శ్రీ నీలం సంజీవరెడ్డి వంటి ప్రముఖుల ప్రశంసల లభించినా ఆయనలో సన్మానాభిలాష రేగలేదు. తన కావ్యాలను తానే చదివి ఆనందించుకునే అజ్ఞాత కవి ఆయన.

శ్రీసోమరాజు భార్య మహాలక్ష్మి. ఆ దంపతులకు నలుగురు కుమారులు. ఆరుగురు కుమార్తెలు. అందరూ ఇప్పుడు ఉన్నత హోదాల్లో ఉన్నారు. తాత రామారావు వారికి దారి చూపారు. శ్రీ సోమరాజు తన పిల్లలకు పూర్తి స్వేచ్ఛనిచ్చినా వారు దురలవాట్లలో సామాన్యమైనదిగా భావించబడే ధూమపానం వ్యసనానికి కూడా దగ్గర కాలేదంటే - పితృభక్తికీ, సోదర ప్రేమకూ, నిస్వార్థతకూ, నిర్విరామ కృషికీ, మంచి అలవాట్లకీ - తనే ఆదర్శంగా నిలిచిన శ్రీ సోమరాజు సద్గుణాలే అందుకు కారణం.

శ్రీ సోమరాజు జూన్, 1996లో కన్నుమూశారు.

## శ్రీమతి జొన్నలగడ్డ మహాలక్ష్మి (1925-91)

శ్రీమతి మహలక్ష్మి 1925లో జన్మించారు. అయిదేళ్ళ వయసుకే ఆమె శ్రీ జొన్నలగడ్డ సోమేశ్వర అచ్యుత రామచంద్రరావు అర్ధాంగి అయినారు. బాల్యవివాహం కారణంగా ఆమె తన తెలివికి న్యాయం చేకూర్చగలిగినంత చదువునూ, ప్రతిభకు తగినంతగా సంగీత సాహిత్యాలనూ అధ్యయనం చేయలేకపోయారు. భోగభాగ్యాలలో పుట్టి పెరిగినా ప్రాజ్ఞత తెలిసినాక ఆమె తన జీవితాన్ని భర్త, పిల్లల కోసం ధారపోశారు. పదిమంది బిడ్డలకు తల్లి అయుండీ - అపాత్ర దానాలతో కరిగిపోతున్న ఆస్తికి అసహాయ వీక్షణాలతో వీడ్కోలు చెప్పగలిగిన ఆ మహాసాధ్వి గుణగణాలే భర్తకు సుఖశాంతుల్నీ, పిల్లలకు సమాజంలో ఉన్నత స్థానాన్నీ ఇచ్చాయంటే అతిశయోక్తి కాదు.

శ్రీమతి మహాలక్ష్మి పేరవరం గ్రామస్థుల ముద్దుబిడ్డ. అయిదవ ఏట నుంచి కన్ను మూసేదాకా ఆమె గ్రామ కుటుంబ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఆమెని అభ్యుదయ భావాలు. సంప్రదాయాన్ని పాటించినా అందులో కులమతాలకు తావిచ్చేవారు కాదు. ఆడపిల్లకు ఆర్థిక స్వాతంత్ర్యం అవసరమనీ, అందుకు చదువొక సాధనమనీ ప్రబోధించి ఎందరినో ప్రభావితుల్ని చేశారామె. ఆమె దైవభక్తి చెప్పుకోదగ్గది. ఆమె రచించి వరస కట్టిన పాటల మాధుర్యం పేరవరం భజన సమాజం వారికి తెలుసు. "రమణా నీ మహిమలెన్నా తరమా బ్రహ్మాదులకైనా మహామునులకైనా రమణా నీ మహిమలెన్నా తరమా" అంటూ ఆమె పాడుతుండే పాట ఇప్పటికీ పేరవరం గ్రామస్థుల చెవుల్లో గింగురుమంటూనే ఉంటుంది. అయితే ఇతరుల సుఖ సౌఖ్యాల కోసమే ఆమె భగవంతుని ప్రార్థించేవారు. సంతృప్తికరంగా జీవించాననీ, తనకు కోరికలు లేవనీ చనిపోవడానికి కొద్ది నెలల ముందు ఆమె అంటూండేవారు.

నిస్వార్థం, అభ్యుదయం, మానవత్వం, ఆస్తికత్వం, సమపాళ్ళలో మూర్తీభవించిన శ్రీమతి మహాలక్ష్మి సెప్టెంబర్, 1991లో కన్నుమూశారు.

❁❁❁

ఈ పుణ్యదంపతుల పిల్లలందరూ సమాజంలో ఉన్నతస్థానాలు సాధించారు. అందుకు కారణం వీరి పుణ్యఫలమేననీ తమ ప్రతిభ కాదనీ వారనుకునేది అక్షరసత్యమని నాకూ తోస్తుంది. 'వసుంధర' కలం పేరులో భాగస్వామి అయిన నా జీవిత భాగస్వామి రాజగోపాలరావు వీరి రెండో అబ్బాయి. నా గురించి 'రచన' పాఠకులకు ప్రత్యేక పరిచయం అవసరం లేదనుకుంటాను. నా అత్తమామల ఆదర్శాలు భావి రచయితలకు స్ఫూర్తినీ, ఉత్తేజాన్ని కలిగించడానికి వారిని సంస్మరించే ఈ చిన్న పురస్కారం దోహదం చేస్తుందని ఆశ.

**- రామలక్ష్మి**

మాటంటాను- ఏమీ అనుకోకేం? అత్త పూర్వకాలం మనిషి కాబట్టి భార్యంటే అలాగే ఉండాలి కామోసనుకుంటోందేమో! కొన్నాళ్ళకే నాకావిడంటే ఇంత జాలి పుట్టిందే- మరి చిన్నప్పట్నించి కలిసుంటున్నావ్- మీ అమ్మకి అన్యాయం జరుగుతోందని నీకెప్పుడూ అనిపించలేదా? మీ నాన్నకి ఎదురు తిరగాలనిపించలేదా? ఎప్పుడూ నీ గురించి ఆలోచించే కన్నతల్లికోసం నువ్వేం ఆలోచించలేదంటే- నీ గురించి ఏమనుకోవాలి? భార్య అంటే గాయత్రి అత్తలాగే భర్త దౌర్జన్యాన్ని సహించి బానిసలా పడి ఉండాలనిగానీ నువ్వనుకోవడం లేదు కదా! అదే నిజమైతే- దటీజ్ టూ మచ్ కార్తీక్!

నీ గురించి నాకు తెలుసనే నమ్ముతున్నాను. ఈ ఉత్తరానికి నువ్విచ్చే సమాధానం నా నమ్మకాన్ని వమ్ము చెయ్యదని ఆశ. బదులుకోసం ఆత్రుతగా ఎదురు చూస్తూ-

నీ

శ్రావణి"

✲ ✲ ✲

"డియర్ కార్తీక్!

కాబోయే జీవిత భాగస్వామివి. పెళ్ళికిముందే మనమధ్య ఎలాంటి సందేహాలూ ఉండకూడదు. అదీకాక మీ ఇంట్లో ఉండే మీ నాన్నా, నువ్వూ, తమ్ముడూ- ముగ్గురు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# జగన్నాటకం

చలచల్లగా ఉంది భాగ్యనగరంలో బాలానగరం పారిశ్రామికవాడలోని ఆగది.

వేడివేడిగా ఉన్నాడు ఆ గదిలోని తిరుగుడు కుర్చీలోని పరమశివుడు.

పై చల్లదనం లోపలి వేడిని జయించలేక పోతోంది. చేసిన ఆలోచన చెయ్యకుండా చేస్తూ వేడెక్కిపోతున్నాడు పరమశివుడు.

ఈ వైపరీత్యానికి కారణం ఓ శిశుమరణం.

మరణాలు జనాభా నియంత్రణకు ఆభరణాలు - అన్నది ఓ నినాదం చెయ్యాలని పరమశివుడి రహస్య వాంఛ. అభివృద్ధి సూచికలలో శిశు మరణాల రేటు తగ్గటం, ఆయుః ప్రమాణం పెరగటం తప్పుగా చేర్చారేమోనని అతని అనుమానం.

ఐనా అతను ఆ శిశుమరణానికి విచారిస్తున్నాడు.

నెలతక్కువగా ఓ బిడ్డపుట్టి, రోజు తిరక్కుండా చచ్చి తన ప్రగతికి అడ్డుపడతాడని పరమశివుడుకి కల రాలేదు. డబ్బులు జుర్రుకునే జ్యోతిష్కులు చెప్పలేదు. రోజుకోరకం కనిపెట్టే శాస్త్రజ్ఞులు ముందేం జరగబోతోందో చెప్పే యంత్రం కనిపెట్టలేదు. కలలూ, జ్యోతిష్కులూ, శాస్త్రజ్ఞులూ కూడబలుక్కుని కుట్ర పన్నినందుకు కూడా అతను విచారిస్తున్నాడు.

అతనికప్పుడు రెండు గుర్తు వచ్చాయి. గ్లోబల్‌విలేజ్ అన్న తెల్లోడి తెలివి. పల్లెటూరిని ఏలడం వస్తే పెపంచకం ఏలడం అదే వస్తుందిరా- అనే బ్రహ్మనాయుడి చుట్ట పీలుపు.

తన చలచల్లని గదిని, శబ్దాల కార్ఖానాని, కాలుష్యాన్ని విరబూస్తున్న పారిశ్రామికవాడని, జనాన్ని కలిగినోళ్లు లేనోళ్లుగా విడదీస్తున్న భాగ్యనగరాన్ని, అంతా చూడలేక కళ్లు మూసుకున్న బుద్ధుడినీ వదిలి ఆఘమూ, మేఘమూ ఎక్కి బ్రహ్మనాయుడి మిద్దెమీద దిగాడు శివుడు.

* * *

నోట్లోచుట్టతో.. నోటిమీద మీసాలతో.. బుర్రలో అనంత వేదాంతాలతో.. శరీరంలో దిగుతున్న మందుతో.. పక్కలో సరస్వతిని ఇప్పుడే వాడాలా ఇంకొంచెం తాగి వాడాలా అన్న సందిగ్ధంతో.. తన డాబా మీద.. తన మంచం మీద.. ఆదమరపుగా ఉన్నాడు బ్రహ్మనాయుడు.

'పాహి పాహి' అంటున్న శివుడి కేకలకి ఆదిరిపడి, కళ్లు విప్పి, సరస్వతికి దుప్పటి కప్పి 'రావయ్యారా' అంటూ ఆహ్వానించాడు.

'అసలు నువ్వొస్తే సాలు - సావు వోసన గుప్పుమంటది.' పకపక నవ్వాడు.

వివిన మూర్తి

'నీకన్నీ యిగటాలే.. పక్కలో సరస్వతమ్మ సాలు నీకు.. నీకేటి సీకా సింతా??'

'ఓసోసి.. పదిమందిని ఎట్టుకుని, వంద పారేసి, ఏలు లాగేస్తావు.. నీకొచ్చిన సావేటో!!'

పరమ శివుడు గద్గద స్వరంతో అన్నాడు. 'ఔను బెమ్మం. ఆ సావు నా సావుకే వచ్చింది..'

'ఏసావూ నీసావుకి రాగూడదే '

'నువ్వన్నది నిజమే గాని ఇప్పుడది అబద్ధం.. ఓ సావు నాసావుకే వచ్చింది..'

'ఎవరిదా సావు..'

'ఓ నెలతక్కువ బిడ్డది. ఇంకుబేటర్లో కునికేసింది.'

'ఇంకుబేటరా.. అదేటది?'

'చంటిబిడ్డలకి నెలలు నిండకుండా పుడితే అమ్మకడుపులో ఉన్నట్టు తగిన ఉష్ణోగ్రత కల్పించే బాక్స్. ' అంది దుప్పటి లోంచి సరస్వతి.

'అదెవరు.. కొత్త సరస్వతమ్మ లాగుంది.'

'అవునబ్బా.. బాగా సదుంకుంది. లోకాలన్నీ సూసింది. ఏటేటో మాటాడుద్ది. ఏటీ మాటాడదు మనం అడిగితే...'

'మరొచ్చి నీ పక్కలో ఎందుకు తొంగుంది..'

'మరదే యిసిత్రం. అది సరేగాని దాని కత ఇంటావా- నీకత సెపుతావా..'

'నాకత సెప్పుకుంతాను. ఆరుస్తావో.. తీరుస్తావో సూస్తాను.' అంటూ నిట్టూర్చాడు శివుడు.

'నెలలు నిండకుండా కొంపలు మునిగినట్టు పుట్టి, ఇంకుబేటరులోనే గిట్టి, నా కొంప ముంచిందో శిశువు.

-' అన్నాడు శివుడు.

'ఛ! ఆటిల్లో శిశువు మరణించకపోతే పశువు మరణిస్తదా శివుడూ-' గునగునా నవ్వాడు బ్రహ్మాం.

'నువ్వన్నదీ పాయింటేగాని.. ఇది ఆరోశిశువు.'

'ఈ శిశువు మన శిశువా? మనవోళ్ల శిశువా? మన కులపోళ్ల శిశువా? ఎందుకు ఇసారం?'

'చ' అన్నాడు శివుడు చటుక్కున.

'అవుతే ఆసావు నీసావుకెందు కొచ్చిందీ?-' అంటూ చుట్ట ముట్టించాడు బ్రహ్మాం.

'అదే విధి అనొచ్చు. యుద్ధాలు జరిగిపోతన్నాయి. భవనాలు లేచిపోతన్నాయి. ఓడలు మునిగిపోతన్నాయి. విమానాలు కూలిపోతన్నాయి. మనుషుల్ని పిట్టలు పేల్చినట్టు పేల్చేస్తన్నారు. విమానాలతో బాంబులు పట్టుకెళ్లి గంపల్తో ఒంపినట్టు ఒంపే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

